
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

సిద్దిపేట

5

ఆదివారం 17 నవంబరు 2024





సిద్దిపేటలోని పరీక్ష కేంద్రంలో నంబర్లు వేస్తున్న సిబ్బంది

కాకిపడగలు.. మహాభారత కథకులు

సండే స్పెషల్ Sunday Special

'శ్రీపార్వతీశుండయా.. శ్రీవల్లంభుండయా దీవించు ఓ గంగా.. బావిడుపు గంగా గంగవై జగమందు వెలిసినావమ్మా మాకు వాక్కియ్యవే నలినామాకాక్షి ఒప్పగా ఈ కథ చెప్పబూనినాము' అంటూ గంగమ్మను తలుస్తూ రాగయుక్తంగా కథను మొదలు పెడతారు కాకిపడగల వారు. చేతిలో హార్మోనియం, మద్దెలు, తాళాలు మోగుతుండగా.. పాత్రకు తగిన వేషధారణతో, కాళ్ల గజ్జెల చప్పుడు చేస్తూ, రాగమెత్తి ముదిరాజ్‌ల గొప్పతనాన్ని గానం చేస్తారు. ఈరోజుల్లో కనుమరుగవుతున్న కాకిపడగల వృత్తిని ఇంకా అక్కడక్కడ కొందరు నమ్ముకుని జీవిస్తున్నారు. సాంస్కృతిక వారసత్వాన్ని భవిష్యత్తు తరాలకు అందజేస్తున్నారు.

- భారతంలోని ముదిరాజ్‌ల చరిత్రను గానం చేసే కులస్థులు
- వారిచ్చే ప్రతిఫలంతోనే బతుకుదెరువు
- వృత్తిని నమ్ముకుని జీవిస్తున్న పలువురు
- కథాగానం కోసం ఎనిమిది నెలల సంచార జీవితం

7



వేషధారణలో కాకిపడగలు



ప్రదర్శన చేస్తున్న కాకిపడగలు

నిమిషం ఆలస్యమైనా నో ఎంట్రీ

- నేడు, రేపు గ్రూప్-3 పరీక్షలు
- ఏర్పాట్లు పూర్తి

సిద్దిపేట క్రైం, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్రంలో నేడు, రేపు జరగనున్న గ్రూప్-3 పరీక్షలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లా కేంద్రంలో 37 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. 13,408 మంది అభ్యర్థులు హాజరు కానున్నారు. పరీక్ష ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి 5.30 గంటల వరకు ఉంటుందని, అభ్యర్థులు గంట ముందే సెంటర్లకు చేరుకోవాలని అధికారులు సూచించారు. పరీక్ష సమయానికి అరగంట ముందే పరీక్ష కేంద్రాల గేటు మూసివేస్తారని, నిమిషం ఆలస్యమైనా అనుమతి ఉందని చెప్పారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

గజ్వేల్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ సరఫరాలో ఆదివారం అంతరాయం ఉంటుందని గజ్వేల్ మండలం ప్రజ్ఞాపూర్ విద్యుత్‌శాఖ ఏఈ సత్యం తెలిపారు. ప్రజ్ఞాపూర్ ఫీడర్ పరిధిలోని అహ్మదీపూర్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల దృష్ట్యా ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు అహ్మదీపూర్, పిడిచెడ్, కొల్గూరు, శేరిపల్లి, దిలాల్‌పూర్‌లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, ప్రజలు సహకరించాలని కోరారు.

- కోహెడ: మండలంలోని బస్వాపూర్ పరిధిలోని బద్దిపడగా 33 కేవీ 11 ఫీడర్ పరిధిలో ఆదివారం విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏడీఈ సుధీర్‌బాబు తెలిపారు. విద్యుత్ తీగల కింద చెట్ల కొమ్మల నరికివేత, సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల దృష్ట్యా బస్వాపూర్, పోరెడ్డిపల్లి, ఆరెపల్లి, ముత్తన్నపేట, జ్యోతిరంతండా, చంద్రనాయక్ తండా గ్రామాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు.

ఆయిల్‌పామ్ సాగుకు ప్రభుత్వం కృషి

- కేంద్ర ప్రభుత్వ నూనె గింజల విభాగం సంయుక్త కార్యదర్శి అజిత్‌కుమార్ సాహో



ఆయిల్‌పామ్ తోటను పరిశీలిస్తున్న అజిత్‌కుమార్ సాహో, మనుచౌదరి, అధికారులు

వర్గల్/ములుగు, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్‌పామ్ సాగుకు విశేష కృషి చేస్తున్నదని కేంద్ర ప్రభుత్వ నూనెగింజల విభాగం సంయుక్త కార్యదర్శి అజిత్‌కుమార్ సాహో అన్నారు. శనివారం వర్గల్, ములుగు మండలాల్లోని ఆయిల్ పామ్ సాగును, నర్సరీలను పరిశీలించారు. ముందుగా జిల్లాకు వచ్చిన అజిత్‌కుమార్‌కు కలెక్టర్ మనుచౌదరి మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ములుగులో ఆయిల్‌పామ్, నర్సరీని సందర్శించారు. నర్సరీలో పెంచుతున్న ఆయిల్ పామ్ మొక్కల నాణ్యత, పాటించాల్సిన యాజమాన్య పద్ధతులపై కలెక్టర్ అజిత్‌కుమార్‌కు వివరించారు. గౌరారం రాజీవ్‌రహదారి పక్కన రైతు అభిమన్యుకుమార్‌రెడ్డి ఆయిల్‌పామ్ తోటను, శాఖారంలోని వేలూరి కిష్టారెడ్డి సాగుచేస్తున్న ఆయిల్‌పామ్ తోట, అంతర్ పంటగా సాగుచేస్తున్న బొప్పాయ చెట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా శాఖారంలో ఉద్యానవనశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో అజిత్‌కుమార్ సాహో మాట్లాడారు. భవిష్యత్‌లో ఆయిల్‌పామ్ సాగుకు ఎంతో విశిష్టత ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం ఆయిల్‌పామ్ పంట సాగుకు విశేష కృషి చేస్తున్నదని చెప్పారు. రైతులందరూ ఒకేలా ఆలోచించకుండా నూనె గింజల సాగుకు కృషి చేయాలని సూచించారు. కలెక్టర్ మనుచౌదరి మాట్లాడుతూ ఆయిల్‌పామ్ తోటల్లో అంతర పంటలైన బొప్పాయ, అరటి, కూరగాయలు వంటి వాణిజ్య పంటలను సాగుచేస్తూ.. ఆయిల్‌పామ్ గెలల దిగుబడి వచ్చేవరకూ ఆదాయం పొందాలన్నారు. జిల్లాలో ఆయిల్‌పామ్‌కు సంబంధించిన ఫ్యాక్టరీ నిర్మాణ పనులు జరుగుతున్నాయని, 2025 మే నాటికి పనులు పూర్తవుతాయన్నారు. ములుగులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను సందర్శించారు. అనంతరం ఒడిశా నుంచి వచ్చిన ప్రతినిధులతో మాట్లాడారు. ఆయా కార్యక్రమాల్లో రాష్ట్రఉద్యానశాఖ జాయింట్ డైరెక్టర్ సరోజినీదేవి, ఆయిల్ ఫెడ్ మేనేజర్ సుధాకర్, జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమశాఖ అధికారి సువర్ణ, ఉద్యాన శాఖ అధికారులు, ఆయిల్‌పామ్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

కాలుష్య క్యాసారం

- గజ్వేల్‌లో నిర్మించిన ఎస్టీపీ ప్రారంభించకపోవడంతో మురుగంతా చెరువులోకి..
- రోజురోజుకూ విషతుల్యంగా మారుతున్న చెరువు
- మురుగునీరు తాగలేకపోతున్న పశుపక్షాదులు

గజ్వేల్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి) : కొన్నేళ్లుగా మురుగునీటితో నిండిపోయిన మూసీ నది ప్రక్షాళనకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడితే.. గజ్వేల్ -ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అధికారులు చెరువులను మురికికూపాలుగా మారుస్తున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని కేశవుల చెరువుగా పిలువబడే క్యాసారం గ్రామచెరువు రోజురోజుకూ మురికికూపంగా మారుతుంది. ఎన్నో ఏళ్లుగా గ్రామంలోని పశువులకు తాగునీటిని, బోరుబావులకు భూగర్భజలాలను, చేపలకు ఆవాసంగా ఉన్న చెరువు రోజురోజుకు విషతుల్యంగా మారుతుంది. గజ్వేల్‌లోని రెండు ప్రధాన మురుగు కాలువల ద్వారా వచ్చే నీరు యూనియన్ బ్యాంకు వద్ద గల పెద్దమోరి నుంచి నేరుగా రాజిరెడ్డిపల్లి మీదుగా క్యాసారం చెరువులోకి చేరుతుంది. గ్రామంలోని చెరువు నీటిని పశుపక్షాదులు తాగలేని స్థితికి చేరుకుంది. చెరువు నిండుగా ఉన్నప్పటికీ మురుగునీరు ఉండడంతో దుర్వాసన వెదజల్లుతుంది.

గతంలో మిషన్ కాకతీయలో చెరువు అభివృద్ధి

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన మిషన్ కాకతీయ కార్యక్రమంలో భాగంగా రూ.50లక్షల వ్యయంతో చెరువును పునరుద్ధరించారు. దీంతో నాలుగేళ్లపాటు మత్స్యకారులకు ఉపాధిని కల్పించడంతోపాటు పశుపక్షాదులకు తాగునీటికి అవసరాలకు ఉపయోగపడింది. గ్రామంలో భూగర్భ జలాల పెంపునకు దోహదపడింది. దాదాపు 35 ఎకరాల్లో విస్తీర్ణంలో చెరువు ఉండగా గతంలో 100 ఎకరాల పైన సాగునీటిని అందించింది. ప్రస్తుతం పూర్తిస్థాయిలో మురుగునీటితో చెరువు నిండిపోవడంతో గ్రామంలో దుర్గంధం వెదజల్లుతుందని గ్రామస్థులు చెబుతున్నారు.



గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మునిసిపాలిటీ పరిధి క్యాసారంలోని కేశవుల చెరువు



చెరువులోకి చేరుతున్న గజ్వేల్ మురుగునీరు

ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో భూగర్భ జలాలు విషతుల్యమయ్యే అవకాశం ఉందని, గ్రామంలో పంటలు హానికర స్థాయిలో ఉండడంతోపాటు భూవిలువ పడిపోయే అవకాశం ఉందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో 2018 నుంచి మొదలైన యూజీడీ పనులు మందకొడిగా సాగుతున్నాయి. రాజిరెడ్డిపల్లి వద్ద ప్రభుత్వ స్థలంలో నిర్మించిన ఎస్టీపీకి మురుగునీటిని తరలించి అక్కడ శుద్ధి చేసేందుకు ఏర్పాటు చేశారు. యూజీడీ పనులు బిల్లులు పెండింగ్‌లో ఉండ

మిగతా 8వ పేజీలో...

గురుకులంలో విద్యార్థిని ఆత్మహత్య

- ఫ్యాన్‌కు ఉరేసుకుని బలవన్మరణం
- కొత్లాపూర్ బీసీ వెల్ఫేర్ పాఠశాలలో ఘటన
- కూతురి మృతిపై అనుమానాలున్నాయని తల్లిదండ్రుల ఫిర్యాదు
- సంగారెడ్డి ఆస్పత్రి వద్ద సీపీఐ, విద్యార్థి సంఘాల నేతల ఆందోళన

సంగారెడ్డి రూరల్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి) : సంగారెడ్డి మండలం కొత్లాపూర్ గ్రామంలోని మహాత్మా జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాలలో ఓ విద్యార్థిని శనివారం ఆత్మహత్య చేసుకుంది. పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న స్వాతి(14) అనే బాలిక ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. ఏపీలోని గుంటూరుకు చెందిన పాండురాజ్, దివ్యవాణి దంపతుల చిన్న కుమార్తె స్వాతి.. కొత్లాపూర్ గురుకులంలో తొమ్మిదో తరగతి చదువుతుంది. పాండురాజ్ దంపతులు సదాశివపేటలో ఉంటూ హైదరాబాద్, మదీనగూడలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. వారి పెద్ద కుమార్తె పటాన్‌చెరు మండలం ముత్తంగిలోని గురుకుల పాఠశాలలో పదో తరగతి చదువుతున్నది. కాగా, ఎప్పట్లాగే శనివారం ఉదయం 6 గంటలకు పాఠశాలలో జరిగే ప్రార్థనలో పాల్గొన్న తర్వాత హాస్టల్‌లోని తన గదికి వెళ్లిన స్వాతి ఎంతసేపటికి తిరిగి రాలేదు. దీంతో తోటి విద్యార్థినులు ఆమె కోసం వెళ్లగా తలుపు లోపలి నుంచి గడియపెట్టి ఉంది. కిటికీలో నుంచి చూడగా స్వాతి చున్నీతో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని కనిపించింది. విషయం తెలుసుకున్న పాఠశాల సిబ్బంది వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు స్వాతిని వెంటనే సంగారెడ్డి ప్రభుత్వాస్పత్రికి తరలించగా.. బాలిక అప్పటికే మరణించినట్టు వైద్యులు నిర్ధారించారు. స్వాతి మృతిపై పోలీసుల ద్వారా సమాచారం అందుకున్న తల్లిదండ్రులు ఆస్పత్రి వద్ద ఆందోళనకు దిగారు. తమ కుమార్తె ఆత్మహత్య చేసుకునేంత పిరికి వ్యక్తి కాదని, స్వాతి మృతిపై అనుమానాలు ఉన్నాయని పోలీసులకు తెలిపారు. ఈ మేరకు వారి నుంచి ఫిర్యాదు తీసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అయితే, సంగారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రి మార్చు రీ వద్ద బాధిత కుటుంబంతో కలిసి సీపీఐ, విద్యార్థి, ప్రజా సంఘాల నేతలు ఆందోళనకు దిగారు. బాధిత కుటుంబానికి రూ.50లక్షల పరిహారం, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తగిన న్యాయం చేస్తామని అధికారులు బాధిత కుటుంబానికి హామీ ఇవ్వడంతో వారంతా ఆందోళన విరమించారు. విద్యార్థిని కుటుంబానికి రూ.2 లక్షలు, అంత్యక్రియలకు రూ.50వేలు ఇచ్చేందుకు ఆర్డీవో రవీందర్ రెడ్డి, గురుకుల పాఠశాల జాయింట్ సెక్రటరీ తిరుపతి అంగీకరించారు. కాగా, మానసిక ఒత్తిడితోనే విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడి ఉండొచ్చని, పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాత మరిన్ని వివరాలు తెలిసే అవకాశముందని సంగారెడ్డి డీఎస్పీ సత్తయ్య గౌడ్ తెలిపారు.



స్వాతి (ఫైల్)

హరిద్రా నదికి గంగా హారతి

- కార్తీకమాసం సందర్భంగా నాచగిరికి పోటెత్తిన భక్తజనం
- ఘనంగా సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు



వర్గల్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి) : దేవాదాయ ధర్మాదాయశాఖ ఆదేశాల మేరకు నాచగిరి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో శనివారం ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.అన్నపూర్ణ పర్యవేక్షణలో పవిత్ర హరిద్రా నదికి (హల్దీవాగు) గంగా హారతి ఇచ్చారు. ఆలయం వద్ద చిన్నారులతో భరతనాట్యంతో పాటు తదితర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్తీకమాసం సందర్భంగా మూడో శనివారాన్ని పురస్కరించుకుని ఆలయానికి భక్తులు అధికంగా తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆలయ మండపంలో 93 మంది దంపతులు సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు, ఏడు జంటలు స్వామి వారికి నిజాభిషేకాలు, తొమ్మిది జంటలు స్వామి వారికి నిత్య కల్యాణాలు నిర్వహించారు. ఆలయ అధికారులు సుధాకర్, నరేందర్, పాండు పర్యవేక్షణలో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ప్రమాదాలకు నిలయం రాజీవ్ రహదారి

- నెల వ్యవధిలోనే ఆరుగురి మృతి, పదుల్లో క్షతగాత్రులు
- రహదారిపై వెళ్లేందుకు జంకుతున్న వాహనదారులు

8



భక్తజనం.. రాత్రంతా జాగారం

- రామునిబండ ఆలయంలో హోమం, పూర్ణాహుతితో ముగిసిన ఉత్సవాలు


7



కోళ్లవ్యాన్ బీభత్సం

- అదుపుతప్పి స్కూల్ బస్సును ఢీకొట్టిన వాహనం
- బస్సు డ్రైవర్‌కు తీవ్ర గాయాలు.. తప్పిన పెను ప్రమాదం

7



కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య


కనకయ్య మృతదేహం

పుల్‌కల్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మెదక్ జిల్లా పుల్‌కల్ మండలం మిన్‌పూర్ గ్రామానికి చెందిన చాకలి కనకయ్య(40)కు అందోల్ మండలం తాలెల్మ గ్రామానికి చెందిన కవితతో వివాహమైంది. వీరికి ముగ్గురు కుమారులు ఉన్నారు. ఇటీవల భార్యాభర్తల మధ్య గొడవ జరగడంతో కొన్నినెలల నుంచి భార్య కవిత పిల్లలతో కలిసి పుట్టింట్లో ఉంటుంది. అప్పటి నుంచి మనస్తాపానికి గురైన కనకయ్య పొలం పనులకు వెళ్తున్నానని చెప్పి ఇంట్లోంచి వెళ్లి.. పుల్కల్ గ్రామ శివారులో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. శనివారం పొలం పనులకు వెళ్తున్న రైతులు గమనించి గ్రామస్థులకు సమాచారమందించారు. భార్య కవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పుల్కల్ పోలీసులు, పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని సంగారెడ్డి ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

ప్రభుత్వాస్పత్రిలో ఆర్థోపెడిక్ సేవలు

మెదక్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్రమైన మెదక్ ఏరియా ఆస్పత్రిలో ప్రభుత్వ వైద్య కళాశాల సౌజన్యంతో ఆర్థోపెడిక్ ఆరోగ్య సంరక్షణ సేవలు ప్రారంభమయ్యాయి. ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ ద్వారా మెదక్ పట్టణ, చుట్టుపక్కన ప్రాంతాల రోగులకు నాణ్యమైన వైద్య చికిత్సలు అందిస్తున్నట్లు ఆస్పత్రి వైద్యులు తెలిపారు. విరిగిన ఎముకల నుంచి క్లిష్ట ఆర్థోపెడిక్ శస్త్రచికిత్సల వరకూ జిల్లా ఆస్పత్రిలో చేయనున్నారు. ఆర్థోపెడిక్‌పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు చుట్టుపక్కల గ్రామాల్లో సాధారణ ఆరోగ్య శిబిరాలు, స్క్రీనింగ్‌లు, ఫాలో అప్ సెషన్ల ద్వారా రోగ నిర్ధారణతో పాటు చికిత్సలు అందిస్తున్నట్లు వైద్య కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వంశీ తెలిపారు. ఈ పథకం కింద జిల్లా ఆస్పత్రిలో జాయింట్ రీప్లేస్‌మెంట్, వెన్నెముక శస్త్రచికిత్సలు, ట్రామా మేనేజ్‌మెంట్, క్లిష్టమైన ఎముక విరుగుళ్ల వంటి పలురకాల ఆర్థోపెడిక్ కేసులను సమర్థవంతంగా నిర్వహిస్తూ చికిత్సలు అందజేస్తున్నామని చెప్పారు.


వైద్యానికి సంబంధించిన అప్రూవల్ పత్రం అందజేస్తున్న వైద్యులు

డిసెంబరు 14న జాతీయ లోక్ అదాలత్

● సంగారెడ్డి జిల్లా ప్రధాన న్యాయాధికారి భవానీచంద్ర


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా న్యాయాధికారి భవానీచంద్ర

సంగారెడ్డి క్రైం, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి) : డిసెంబరు 14న జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ సంఖ్యలో కేసులను పరిష్కరించాలని జిల్లా ప్రధాన న్యాయాధికారి జి.భవానీచంద్ర కోరారు. సంగారెడ్డి జిల్లా కోర్టు సమావేశ మందిరంలో శనివారం జిల్లా పోలీసు, ఎక్సైజ్ అధికారులు జ్యూడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్లతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రిమినల్, ఎక్సైజ్ సంబంధించిన కేసులను రాజీమార్గంలో పరిష్కరించి కక్షిదారులకు సమన్యాయం చేయాలని కోరారు. ప్రతీ పోలీస్‌స్టేషన్ వారీగా ఎన్ని క్రిమినల్ కాంపౌండ్ టేబుల్ కేసులు, ఎక్సైజ్ కేసులు పరిష్కరిస్తారో ముందుగానే సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో న్యాయాధికారులు జయంతి, సునీతారవీంద్రారెడ్డి, జిల్లా సేవాధికార సంస్థ కార్యదర్శి బీ.రమేష్, న్యాయాధికారులు ధనలక్ష్మి, తేజశ్రీ, ప్రభుత్వ న్యాయవాది ప్రభుదాన్యం, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

డివైడర్‌ను ఢీకొన్న కారు... ముగ్గురి దుర్మరణం

● మృతులు హైదరాబాద్‌లోని సురారానికి చెందినవారు
● ప్రమాదంలో ఒకరికి గాయాలు


ప్రమాదానికి గురైన కారు


నర్సింహారావు (ఫైల్)


సురేష్(ఫైల్)

జహీరాబాద్, నవంబరు 16(ఆంధ్రజ్యోతి) : కారు డివైడర్‌కు ఢీకొట్టడంతో ముగ్గురు దుర్మరణం చెందగా, మరొకరికి తీవ్రగాయాలయ్యాయి. జహీరాబాద్ పట్టణ ఎస్ఐ కాశీనాథ్ తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్‌లోని సురారం ప్రాంతం శివాలయం కాలనీకి చెందిన నర్సింహారావు(45), ఆయన కుమారుడు మనోజ్‌కుమార్(13), స్నేహితులు సురేష్(35), శివకుమార్(40) మహారాష్ట్రలోని గాణ్‌గాపూర్‌కు దైవదర్శనానికి వెళ్లారు. తిరుగు ప్రయాణంలో భాగంగా శుక్రవారం రాత్రి మహారాష్ట్ర నుంచి బయలుదేరారు. శనివారం తెల్లవారుజామున 65వ నంబర్ జాతీయ రహదారిపై జహీరాబాద్ మీదుగా హైదరాబాద్‌కు వెళ్తుండగా, నిద్రమత్తులో ఇంద్రప్రస్థాన్ వద్ద పక్కనే ఉన్న డివైడర్‌ను అతివేగంతో ఢీకొట్టారు. దీంతో నర్సింహరావు అక్కడిక్కడే మృతిచెందగా, సురేష్, శివకుమార్, మనోజ్‌కుమార్ తీవ్ర గాయాలపాలయ్యారు సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని క్షతగాత్రులను మొదటగా జహీరాబాద్ ప్రభుత్వాస్పత్రికి, అక్కడి నుంచి జిల్లా కేంద్రమైన సంగారెడ్డికి తరలించగా చికిత్స పొందుతూ సురేష్ మృతిచెందాడు. శివకుమార్, మనోజ్‌కుమార్‌ల ఆరోగ్యపరిస్థితి బాగలేకపోవడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటుకు ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో శివకుమార్ కూడా మృతిచెందారు. ఈ మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ట్రాక్టర్ పైనుంచి పడి వ్యక్తి మృతి


బీరప్ప(ఫైల్)

పెద్దశంకరంపేట, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): ట్రాక్టర్ పైనుంచి పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన పెద్దశంకరంపేట మండల పరిధిలోని శివాయపల్లి గ్రామ శివారులో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. పెద్దశంకరంపేట ఎస్ఐ శంకర్ తెలిపిన వివరాల ప్రకారం మూసాపేట గ్రామానికి చెందిన కురుమ గొల్ల బీరప్ప(40) వరిధాన్యాన్ని శివాయపల్లి గ్రామ సమీపంలోని రైస్‌మిల్లులో విక్రయించడానికి తన సొంత ట్రాక్టర్‌లో అతని స్నేహితుడు దేవయ్యతో కలిసి వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్‌పై నుంచి బీరప్ప కిందపడి మృతి చెందాడు. కొలకొండ దేవయ్య గోసాయిపల్లి వీరయ్య మద్యం తాగి ట్రాక్టర్‌ను నిర్లక్ష్యంగా నడపడంతోనే తన భర్త కిందపడి మృతిచెందాడని భార్య మల్లమ్మ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రోడ్డు దాటుతుండగా కారు ఢీకొని మహిళ..

టేక్మాల్, నవంబరు16(ఆంధ్రజ్యోతి) : రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని బొడ్మాట్‌పల్లి గ్రామ శివారులో 161 జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. బొడ్మాట్‌పల్లి గ్రామానికి చెందిన భవాని సత్యమ్మ(35) శనివారం పొలం పనులు ముగించుకుని ఇంటికి వస్తూ రోడ్డు దాటుతున్న క్రమంలో అతి వేగంగా వస్తున్న గుర్తు తెలియని కారు ఢీ కొట్టడంతో అక్కడిక్కడే మృతి చెందింది. మృతురాలికి భర్త, కొడుకు ఉన్నారు. సంఘటన స్థలానికి అల్లాదుర్గం సీఐ రేణుక, టేక్మాల్ ఎస్ఐ రాజేష్ చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

సండే స్పెషల్

కాకిపడగలు.. మహాభారత కథకులు

జగదేవ్‌పూర్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి) : కాకాసురుడు(మాయ కాకి) అనే రాక్షసుడుని గెలిచిన బాలకుడు ఈ విషయం తన తల్లిదండ్రులైన జమ్మూకేశ్వర మహారాజు, సూర్యమహదేవికి చెప్పేందుకు ఇంటికి వెళతాడు. తనతో తీసుకెళ్లిన కాకిని ఏడంతుస్థుల ఇంటిపై తన తండ్రి కట్టించిన నాగ పడగ కింద ఉంచుతాడు. అప్పుడు బాలకుడు తల్లి పడిగె నీడన కాకిని ఉంచి అపవిత్రం చేసినందున నువ్వు 'కాకిపడిగెల' వాడివైపొమ్మని శపిస్తుంది. కోపం చల్లారిన తరువాత తల్లి సూర్యమహదేవి నా ఇంట్లో పుట్టిన వాడివి కాబట్టి నా అర్ధ బిడ్డవై భారత కథలు చెప్పుకుంటూ వచ్చే ప్రతిఫలంతో జీవించమంటుంది. వారి సంతతియే కాకిపడగల కులస్థులని కథ. నాటి నుంచి మహాభారత కథను గానం చేస్తున్నామని కాకిపడగలు చెబుతున్నారు. వారి పూర్వీకులైన ముదిరాజుల చరిత్రను చెబుతుంటారు. మహాభారతంలో వారి ప్రస్తావనను జానపద కథరూపకం ద్వారా గానం చేస్తారు. చెబుతున్నారు. ఇదే వృత్తిగా జీవిస్తున్న కళాకారులు ఈ కాకిపడగలు.


ప్రదర్శన చేస్తున్న కాకిపడగలు(ఫైల్)


వేషధారణలో కాకిపడగలు

భారతంలోని ముదిరాజ్‌ల చరిత్రను గానం చేసే కులస్థులు
వారిచ్చే ప్రతిఫలంతోనే బతుకుదెరువు
వృత్తిని నమ్ముకుని జీవిస్తున్న పలువురు
ఎనిమిది నెలలు సంచార జీవితం

సంవత్సరంలో ఎనిమిది నెలలు గ్రామాల్లో పర్యటిస్తూ కాకిపడగలు కథలు చెప్తారు. దీపావళి పండుగ తరువాత నుంచి రోహిణీ కార్తె వరకు వారికి హక్కుగా వచ్చే గ్రామాల్లో పర్యటిస్తూ కథలు చెబుతారు. ముదిరాజ్ కులస్థులకు ఆశ్రిత కులమైన వీరు ముదిరాజుల పుట్టుక, మహాభారతంలో వారి ప్రస్తావనను గానం చేస్తారు. ఇందుకు ముదిరాజులు అందించే ప్రతి ఫలాన్ని స్వీకరిస్తారు. కేవలం తమ పోషకుల కుల పురాణాన్ని మాత్రమే గానం చేస్తారు. వర్షాకాలం ప్రవేశించగానే స్వస్థలాలకు చేరుకుని మిగిలిన నాలుగు నెలలు వాయిద్యాలకు, వస్త్రాలకు మరమ్మతు చేసుకుంటారు. కాకి పడగల కథకులకు ప్రత్యేకంగా గురువులు ఉండరు. తాతముత్తాతలు, పెద్దలే వారి గురువులు. చిన్నప్పటి నుంచే కథలు చెప్పే బృందంలో భాగస్వాములం కావడంతో ఈ కళ అలవడుతుంది. తాళం కొట్టడంతో కులవృత్తిని ప్రారంభిస్తారు. అనంతరం వయసుతో పాటు తబలా, హార్మోనియం వాయిస్తూ కథకులకు కోరస్ అందిస్తుంటారు. అలా మెల్లమెల్లగా కథ నేర్చుకుంటారు. కథలకు సంబంధించి పెద్దలు రాసిన పుస్తకాలు చదువుతుంటారు.

రూ.20 వేల వరకు గిట్టుబాటు

ఒక గ్రామంలో కథ చెప్పాలంటే రూ.30 వేల నుంచి రూ.50 వరకు ఖర్చవుతుంది. వేషధారణతో కథను గానం చేసే బృందంలో ఎనిమిది మంది సభ్యులు ఉంటారు. ఖర్చులు పోనూ రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకు గిట్టుబాటు అవుతుంది. కథ చెప్పడమే అలవాటుగా మారిన వారికి వేరే పనులు అంతగా రావు. కథలు చెప్పినప్పుడు మిగిలిన డబ్బుతోనే నాలుగు నెలలు జీవనం సాగించాల్సి వస్తుంది.

సంచార కులాలుగా గుర్తించాలి

మాది సిద్దిపేట జిల్లా తొగుట మండలం రాంపూర్ గ్రామం. మా తాతలు ముగ్గురు అన్నదమ్ములు. వారి పిల్లలందరూ కాకిపడగల వృత్తినే కొనసాగిస్తున్నాం. మాకు 'వతన్' (వారసత్వంగా వచ్చిన హక్కు) ఉన్న గ్రామాల్లో ముదిరాజ్ కథలు చెబుతుంటాం. మా తాత సంతతి వివిధ ప్రాంతాలకు వలస వెళ్లగా, మేము ఇద్దరం అన్నదమ్ములం జగదేవ్‌పూర్ మండలం మాందాపూర్ గ్రామంలో స్థిరపడ్డాం. మేము మహాభారతంలోని 18 పర్వాలను ఐదు రోజుల్లో గానం చేస్తాం. భారతంలో ముదిరాజు జంపన్నకు సంబంధించిన కథను ప్రధానంగా వినిపిస్తాం. మా ప్రదర్శన ఆది పర్వం నుంచి మొదలవుతుంది. ఆదిశక్తి పుట్టినప్పటి నుంచి త్రిమూర్తులైన బ్రహ్మ, విష్ణువు, మహేశ్వరుల పుట్టుక తదనంతర విశేషాలతో కథను వివరిస్తాం. ముదిరాజుల ఘట్టాన్ని మినహాయిస్తే కథలో భీముడు పాడింబిని పరిణయమాడే ఘట్టం ప్రధానంగా నిలస్తుంది. ఐదు రోజుల పాటు జరిగే కథలో ఈ కథకు ఆదరణ ఎక్కువగా ఉంటుంది. కాకిపడగలను సంచార కులాలుగా ప్రభుత్వం గుర్తించాలి. ఇప్పటికీ కుల ధ్రువీకరణ పత్రాలు ముదిరాజుగానే ఇస్తున్నారు. మాకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలి.

- వెంకటేశం, మాందాపూర్, జగదేవ్‌పూర్ మండలం

భక్త జనం.. రాత్రంతా జాగారం

● హోమం, పూర్ణాహుతితో ముగిసిన ఉత్సవాలు

జగదేవ్‌పూర్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): కార్తీకమాసం పురస్కరించుకుని జగదేవ్‌పూర్ మండలం జంగంరెడ్డిపల్లి గ్రామంలోని రామునిబండ ఆలయంలో కార్తీకమాస ఉత్సవాలు రెండవ రోజూ ఘనంగా నిర్వహించారు. శుక్రవారం వచ్చిన భక్తులు రాత్రి ఆలయ వద్దనే జాగారం చేశారు. శనివారం కూడా పెద్ద ఎత్తున భక్తులు తరలిరావడంతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి. స్వామివారిని దర్శనం కోసం పెద్ద ఎత్తున బారులుదీరారు. సుదర్శన హోమం వైభవంగా నిర్వహించారు. పూర్ణాహుతితో రామాలయంలో కార్తీకమాస ఉత్సవాలు ముగిసినట్లు నిర్వాహకులు తెలిపారు.


గుండంలో పుణ్యస్నానాలు చేస్తున్న భక్తులు

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు ప్రారంభం

● ఉమ్మడి జిల్లాల నుంచి 240 మంది క్రీడాకారులు



క్రీడాజ్యోతిని వెలిగిస్తున్న డీఈవో రాధాకిషన్, ఆర్గనైజింగ్ సభ్యులు

చేగుంట, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల గ్రౌండ్‌లో శనివారం రాష్ట్రస్థాయి అండర్ 14 బాలబాలికల వాలీబాల్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. జిల్లా విద్యాధికారి డాక్టర్ రాధాకిషన్ క్రీడాజ్యోతి వెలిగించి క్రీడలకు శ్రీకారం చుట్టారు. ఉమ్మడి పది జిల్లాల నుంచి 240 మంది క్రీడాకారులు హాజరయ్యారు. సందర్భంగా జిల్లా విద్యాధికారి డాక్టర్ రాధాకిషన్ మాట్లాడుతూ క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలన్నారు. కార్యక్రమంలో ఎస్జీఎఫ్ రాష్ట్ర సెక్రటరీ రాంరెడ్డి, జిల్లా సెక్రటరీ గంగాల రమేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ అల్లి నరేష్, మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్, వాలీబాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పరంజ్యోతి, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజు, అథ్లెటిక్ జిల్లా సెక్రటరీ మధుసూదన్, రాష్ట్ర రగ్బీ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు గణేష్ రవికుమార్, ఎంఈవో నీరజ, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రకళ, వివధ జిల్లాల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు సిద్దిపేట విద్యార్థి


మణిప్రసాద్‌ను సన్మానిస్తున్న డీఐఈవో రవీందర్ రెడ్డి

సిద్దిపేట కల్చరల్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): సిద్దిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి మణిప్రసాద్ ఎస్‌జీఎఫ్ అండర్ 19 రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా డీఐఈవో రవీందర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారయణ రెడ్డి, ఎస్‌జీఎఫ్ స్పోర్ట్స్ జిల్లా ఇన్‌చార్జ్ వెంకటేష్ మణిప్రసాద్‌ను అభినందించి, శాలువాతో సత్కరించారు. చదువుతో పాటుగా క్రీడల్లో రాణించాలని వారు ఆకాంక్షించారు.

కళారంగంలో రాజగోపాల్‌పేట విద్యార్థుల ప్రతిభ


విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

నంగునూరు, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి) : కళారంగంలో నంగునూరు మండలం రాజగోపాలపేట హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. ఈ మేరకు శనివారం పాఠశాల ఆవరణలో వారికి అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం కనకయ్య మాట్లాడుతూ బాలల దినోత్సవంలో భాగంగా హైదరాబద్‌లోని రామానుజారావు కళామందిరంలో నిర్వహించిన పోటీల్లో పాఠశాల విద్యార్థులు సత్తా చాటారన్నారు పుస్తక సమీక్ష విభాగంలో ఏ.రమ్య, పాటల పోటీలో ఏ.రాజేశ్వరి, చిత్రలేఖనంలో ఏ. వైష్ణవి, వచన కవిత్వ విభాగంలో కే.వినీత్ విజేతలుగా నిలిచినట్లు తెలిపారు. కళలపై విద్యార్థులకు ఆసక్తి పెంచేలా కృషి చేసిన ఉపాధ్యాయురాలు శ్రీలలితను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బాలాంజనేయులు, సతీశ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, శంకర్, ఖాదర్ బాబా, తిరుపతి, మురళీకృష్ణ, శ్రీలత, జ్యోతి పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ నుంచి ముగ్గురు విద్యార్థుల పరారీ

● గోడదూకి పారిపోయిన పదోతరగతి విద్యార్థులు
● ముగ్గురూ బొల్లారానికి చెందిన వారే..




అదృశ్యమైన విద్యార్థులు

జిన్నారం, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): బొల్లారం మోడల్ పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు అదృశ్యమయ్యారు. బొల్లారం సీఐ గంగాధర్ తెలిపిన వివరాల ప్రకారం పాఠశాల పదోతరగతి విద్యార్థులు మనోజ్‌కుమార్, అఖిల్, మల్లిఖార్జున్ శనివారం మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో పాఠశాల ప్రహరీ గోడ దూకి పారిపోయారు. విద్యార్థులు స్థానికంగా నివాసం ఉండేవారు కావటంతో వారి ఆచూకీ కోసం కుటుంబసభ్యులను సంప్రదించగా రాలేదని తేలడంతో ప్రిన్సిపాల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తలిపారు. విద్యార్థుల ఆచూకీ తెలిసినవారు 8712656729 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. విద్యార్థుల ప్రవర్తనపై టీచర్లు, తల్లిదండ్రులు మందలించటమే వారు పారిపోవడానికి కారణమని తెలిసింది.

కోళ్లవ్యాన్ బీభత్సం

● అదుపుతప్పి స్కూల్ బస్సును ఢీకొట్టిన వాహనం
● బస్సు డ్రైవర్‌కు తీవ్ర గాయాలు.. ● తప్పిన పెను ప్రమాదం

గజ్వేల్ రూరల్, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): గజ్వేల్ పట్టణంలో కోళ్ల వ్యాన్ బీభత్సం సృష్టించింది. గజ్వేల్ మండలం పిడిచెడ్ గ్రామం నుంచి జెన్ హెరిటేజ్ పాఠశాలకు చెందిన బస్సు గజ్వేల్ ప్రభుత్వాసుపత్రి సిగ్నల్ వద్ద ప్రజ్ఞాపూర్ వైపు మళ్తుండగా, తూప్రాన్ వైపు నుంచి వస్తున్న కోళ్ల వ్యాన్ ఢీకొట్టింది. ఈ క్రమంలో పాఠశాల బస్సు అదుపు తప్పి ట్రాఫిక్ కంట్రోలర్ కంటైనర్‌ను ఢీకొట్టింది. కోళ్ల వ్యాన్ అదుపు తప్పి రోడ్డు దాటి ప్రభుత్వాసుపత్రి ఎంట్రన్స్ వైపు దూసుకువెళ్లింది. ఈ ప్రమాదంలో పాఠశాల బస్ డ్రైవర్ రామోళ్ల నర్సింహులుకు తీవ్ర గాయాలు కాగా పాఠశాల ఆయా శారద, విద్యార్థిని ఈషితకు గాయాలయ్యాయి. కోళ్ల వ్యాన్ డ్రైవర్ ఉప్పరి నరేశ్ వ్యాన్ వదిలేసి అక్కడి నుంచి వెళ్లిపోయాడు. ఈ విషయమై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు గజ్వేల్ ఇన్‌స్పెక్టర్ సైదా తెలిపారు.



ట్రాఫిక్ కంట్రోల్ కంటైనర్‌ను ఢీకొన్న బస్సు

కూలీపై పిడిగుద్దులు..

కోపోద్రిక్తులైన స్థానికులను చూసి డ్రైవర్ నరేశ్ పరారయ్యాడు. అయితే అదే వ్యాన్‌లో ప్రయాణిస్తున్న కూలీ(కోళ్లను అన్‌లోడ్ చేసే పనివారు)ని డ్రైవర్‌గా భావించిన స్థానికులు పిడిగుద్దులు కురిపించారు.

తాజా మాజీ సర్పంచే ప్రధాన నిందితుడు

● యువకుడిపై హత్యాయత్నం కేసును ఛేదించిన పోలీసులు
● సుపారీ గ్యాంగ్‌తో అంతమొందించేందుకు కుట్ర
● వివరాలు వెల్లడించిన గజ్వేల్ ఏసీసీ పురుషోత్తంరెడ్డి


వివరాలు వెల్లడిస్తున్న గజ్వేల్ ఏసీపీ పురుషోత్తంరెడ్డి

తొగుట, నవంబరు 16: తొగుట మండలం లక్ష్మాపూర్ గ్రామంలో ఈనెల 11న మాజీ సర్పంచ్ కొడుకు రాజుపై హత్యాయత్నం కేసును పోలీసులు ఛేదించారు. శనివారం సాయంత్రం తొగుట పోలీసుస్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ పురుషోత్తంరెడ్డి ఈ కేసు వివరాలు వెల్లడించారు. గ్రామ మాజీ సర్పంచ్ పిట్ల శ్రీనివాస్ కొడుకు రాజు మల్లన్నసాగర్ నిర్వాసితులకు గ్రామంలో ఇచ్చిన ప్లాట్లలో అవకతవకలు జరిగినట్లు ఇటీవల సోషల్ మీడియాలో పోస్టుపెట్టారు. దీంతో గ్రామ తాజా మాజీ సర్పంచ్ కొలిచెల్మ స్వామి, అతని తమ్ముడు కర్ణాకర్ ఎలాగైనా రాజును అడ్డుతొలగించాలని నిర్ణయించి అదే గ్రామానికి చెందిన కనకరాజును సంప్రదించారు. అతడు తన స్నేహితుడైన తుక్కాపూర్ గ్రామానికి చెందిన గండ్యాల నగేష్ అలియాస్ నర్సింహులుతో విషయం చెప్పగా, అతడు రాంపూర్ గ్రామానికి చెందిన జంగిటి భిక్షపతి, పెద్దమాసాన్‌సపల్లి గ్రామం ఇందిరానగర్‌కాలనీకి చెందిన కదారి సాగర్‌తో కలిసి రాజు హత్యకు పథకం రచించారు. సాగర్ స్నేహితులైన గణేష్, ఫిరోజ్, వాజిద్, మురళికృష్ణలను రప్పించి ఈ నెల 11న సాయంత్రం లక్ష్మాపూర్ గ్రామ శివారులోని వ్యవసాయబావి వద్దకు రాజును పిలిపించి బీరుబాటిళ్ల, కంకరరాళ్లతో దాడిచేయగా తీవ్ర రక్తస్రావమై అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. దీంతో చనిపోయాడని గ్రహించిన వారు అక్కడి నుంచి పరారయ్యారు. కొంత సమయానికి రాజుకు మెళకువ వచ్చి రక్తగాయాలతో ఇంటికి చేరుకోవడంతో కుటుంబీకులు అతడిని చికిత్స కోసం సిద్దిపేట ఆసుపత్రికి తరలించారు. బాధితుడి తండ్రి ఫిర్యాదు మేరకు తొగుట సీఐ లతీఫ్, ఎస్ఐ రవికాంత్‌రావు నేతృత్వంలో విచారణ చేపట్టి హత్యాయత్నం కేసులో ప్రమేయమున్న ఆరుగురి నిందితులను శనివారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఇందులో ఇద్దరు మైనర్లు ఉన్నట్లు తెలిపారు. సుపారీ గ్యాంగ్‌కు డబ్బులు సమకూర్చిన తాజా మాజీ సర్పంచ్ కొలిచెల్మ స్వామితో పాటు కదారి సాగర్, గణేష్, జంగిటి భిక్షపతి పరారీలో ఉన్నారని, త్వరలో పట్టుకుంటామని గజ్వేల్ ఏసీపీ పురుషోత్తంరెడ్డి తెలిపారు.

తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ చీఫ్ కోఆర్డినేటర్‌గా నర్సింహాచారి


బండోజు నర్సింహాచారి

సిద్దిపేట కల్చరల్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి) : తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ చీఫ్ కోఆర్డినేటర్‌గా సిద్దిపేటకు చెందిన బండోజు నర్సింహాచారి నియమాకమైనట్లు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు డా. చింతపట్ల వెంకటచారి తెలిపారు. తెలుగువారిలో ఉన్న ప్రతిభాపాటవాలు గుర్తించి వారికి ఒక గుర్తింపు తేవాలన్న ఉద్దేశంతో తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ సంస్థను ఏర్పాటు చేశారు. సంస్కృతి, సంప్రదాయాలను తెలగువారి కట్టుబొట్టు, తెలుగు పండుగలకు ప్రాధాన్యతనిస్తూ ఈ వేదికగా రికార్డులు నిలుస్తున్నాయి. సంగీతం, సాహిత్యం, నృత్యం, క్రీడలు, యోగా వివిధ రంగాల్లో ప్రత్యేకంగా చేయగలిగిన వారికి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ నుంచి అవార్డులు అందజేస్తున్నారు.

ఈ స్థలం మాదే..

● మాల సదర్ సంఘం సభ్యుల ఆందోళన
● మున్సిపల్ బోర్డు తొలగింపు


పోలీసులతో మాట్లాడుతున్న సంఘం సభ్యులు

సిద్దిపేట అర్బన్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి) : సిద్దిపేట పట్టణంలో మోడ్రన్ బస్టాండ్ సమీపంలో ఫిషరీస్ కార్యాలయం వెనకాల ఉన్న ఖాళీ స్థలం తమదేనంటూ సిద్దిపేట మాల సదర్ సంఘం సభ్యులు శనివారం ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు ఎర్ర పురుషోత్తం, ప్రధాన కార్యదర్శి గ్యాదరి వెంకటస్వామి మాట్లాడుతూ సర్వే నెంబరు 1551లోని మూడు గుంటల భూమిలో తమ పూర్వీకుల సమాధులు ఉండేవని తెలిపారు. ప్రస్తుతం అక్కడ 250 గజాల స్థలం మాత్రమే మిగిలిందని, ఆ స్థలాన్ని కూడా మున్సిపల్ అధికారులు బోర్డు పెట్టి కబ్జా చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఈ స్థలం తమ పూర్వీకుల నుంచి మాల సంఘం ఆధీనంలోనే ఉన్నదని చెప్పారు. అయితే జనవరిలో అక్కడున్న సమాధులను తొలగించడంతో గొడవలు జరిగాయని, సంబంధిత అధికారులు వచ్చి దీపావళి వరకు సమస్యను పరిష్కరిస్తామని హామీఇచ్చినట్లు తెలిపారు. ఈ 10 నెలలకాలంగా అక్కడ మాల సదర్ సంఘం బోర్డును ఏర్పాటు చేశామని సభ్యులు పేర్కొన్నారు. దీపావళి వరకు సమస్యను పరిష్కరిస్తామని చెప్పిన అధికారులు.. రెండురోజుల క్రితం ఈ స్థలం మున్సిపాలిటీకి చెందుతుందని బోర్డు పాతారన్నారు. దీంతో శనివారం మాల సదర్ సంఘం ఆధ్వర్యంలో సుమారు 400 మంది పురుషులు, మహిళలు కలిసి స్థలం వద్దకు చేరుకుని ఆందోళన చేసి బోర్డును తొలగించినట్లు చెప్పారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ సిబ్బంది, పోలీసులు స్థలం వద్దకు చేరుకోగా మాల సంఘం సభ్యులు విషయాన్ని పూర్తిగా వారికి వివరించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం వద్దకు ర్యాలీగా వెళ్లి.. ఆ స్థలంపై హక్కు పత్రాన్ని సంఘానికి అందజేయాల్సిందిగా వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాల సంఘం సభ్యులు, కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్య సమస్యలతో వ్యక్తి ఆత్మహత్యాయత్నం


రాజయ్య(ఫైల్)

మిరుదొడ్డి, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): అనారోగ్య సమస్యలతో ఓ వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన అక్బర్‌పేట-భూంపల్లి మండలం అల్మాస్‌పూర్‌లో శుక్రవారం రాత్రి చోటుచేసుకున్నది. అక్బర్‌పేట ఎస్‌ఐ హరీశ్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన రాజయ్య(51) అనే వ్యక్తి కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. ఈ విషయాన్ని తరచూ తన భార్యకు చెప్పుకుంటూ కలత చెందుతూ ఉండేవాడు. శుక్రవారం వ్యవసాయ పొలం వద్దకు వెళ్లిన రాజయ్య రాత్రి అయినా ఇంటికి రాకపోవడంతో అతడి కుమారుడు పొలం వద్దకు వెళ్లి చూడగా పురుగులమందు తాగి పడిపోయి ఉన్నాడు. వెంటనే 108లో సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యుల సూచన మేరకు హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్సపొందుతూ తెల్లవారుజామున మృతిచెందాడు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసున మోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ తెలిపారు.

వాహనాల తనిఖీ

కొండపాక, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వెలికట్ట క్రాస్ రోడ్ వద్ద రాజీవ్ రహదారిపై శనివారం కుకునూర్‌పల్లి పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. పెండింగ్ చాలన్లను పరిశీలించారు. డ్రంక్ అండ్ డ్రైవ్, సీటు బెల్ట్ తదితర నిబంధనలను పరిశీలించారు.

ప్రమాదాలకు నిలయం.. రాజీవ్ రహదారి

● నెల వ్యవధిలోనే ఆరుగురి మృతి, పదుల్లో క్షతగాత్రులు ● రహదారిపై వెళ్లేందుకు జంకుతున్న వాహనదారులు


బెజ్జంకి క్రాసింగ్ వద్ద రోడ్డు ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారును పరిశీలిస్తున్న పోలీసులు (ఫైల్)

బెజ్జంకి, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): నిత్యం వందలాది వాహనాలు ప్రయాణించే రాజీవ్ రహదారి ప్రమాదాలకు కేరాఫ్‌గా మారుతున్నది. ఏ వైపు నుంచి ఏ వాహనం వచ్చి ఢీ కొడుతుందోనని వాహనాదారులు భయం భయంగా ప్రయాణాలు సాగిసున్నారు. రాజీవ్ రహదారిపై ప్రయాణం సాగించాలంటేనే ఏ క్షణాన ఏం జరుగుతుందో తెలియని దుస్థితి. అతివేగం, అజాగ్రత్త వల్ల వరుసగా జరుగుతున్న ప్రమాదాల కారణంగా రాజీవ్ రహదారిపై ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారు. దీంతో రాజీవ్ రహదారిపై ప్రయాణం అంటేనే వాహనాదారులు జంకుతున్నారు.

వరుస ప్రమాదాలు

బెజ్జంకి మండలంలోని రేగులపల్లి నుంచి దేవక్కపల్లి వరకు సుమారు మండల పరిధిలో 17 కిలోమీటర్ల మేర రాజీవ్ రహదారి విస్తరించి ఉన్నది. నెలరోజుల వ్యవధిలోనే పదుల సంఖ్యలో ప్రమాదాలు జరగగా ఆరుగురు మృతిచెందారు ఆ వివరాలను పరిశీలిస్తే.. బెజ్జంకి క్రాసింగ్ వద్ద గుండారం గ్రామానికి చెందిన వ్యక్తి రోడ్డు దాటుతుండగా కారు ఢీకొట్టడంతో మృతి చెందాడు. గాగిల్లాపూర్ స్టేజి వద్ద రోడ్డు దాటుతుండగా ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొట్టడంతో బెజ్జంకి క్రాసింగ్‌కు చెందిన స్వామి అనే వ్యక్తి మృతి చెందాడు. తోటపల్లి శివారులో రోడ్డు పక్కన ఉన్న రైలింగును ద్విచక్ర వాహనం ఢీ కొట్టి గోదావరిఖనికి చెందిన యువకుడు మృతిచెందాడు. బెజ్జంకి క్రాసింగ్ శివారులో రోడ్డు పక్కన ఉన్న కల్వర్టును కారు ఢీకొట్టడంతో హైదరాబాద్‌కు చెందిన తల్లి కూతురు మృతి చెందారు. గాగిల్లాపూర్ స్టేజి సమీపంలో ద్విచక్రవాహనాన్ని కారు ఢీకొట్టడంతో గాగిల్లాపూర్‌కు చెందిన సత్తయ్య అనే వ్యక్తి మృతి చెందాడు. నెలరోజుల వ్యవధిలోనే జరిగిన ప్రమాదాల్లో మృతి చెందిన వారే కాకుండా ఎంతోమంది తీవ్ర గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అజాగ్రత్త, అతివేగం మూలంగా రాజీవ్ రహదారిపై ప్రమాదాలు జరిగి ఎన్నో కుటుంబాలకు అంతులేని శోకాన్ని మిగుల్చుతున్నాయి.

ప్రమాదకరంగా మూలమలుపులు

రేగులపల్లి నుంచి దేవక్కపల్లి వరకు ఉన్న రాజీవ్ రహదారి వెంబడి ఎన్నో మూలములుపులు ప్రమాదకరంగా ఉన్నాయి. గాగిల్లాపూర్ స్టేజీ సమీపంలో రెండు పెట్రోల్ బంకులు ఉండగా చుట్టుపక్కల గ్రామాల వాహనదారులు పెట్రోల్ బంక్‌లోకి వెళ్లి తిరిగి రాంగ్ రూట్లో వస్తుంటారు. అక్కడే ప్రమాదకరంగా ఉన్న మూలమలుపు వద్ద ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించక ఎంతోమంది ప్రమాదాల బారినపడ్డారు. బెజ్జంకి క్రాసింగ్, రేగులపల్లి వద్ద ప్రధాన కూడలి ఉండడంతో ప్రయాణం సాగించేందుకు ఎంతోమంది ప్రజలు అక్కడ బస్సుల కోసం రోడ్డు మీదే వేచి చూస్తుంటారు. ఈ క్రమంలో ప్రజలు వాహనదారులు రోడ్డు దాటుతున్న క్రమంలో వాహనాలను గమనించకపోవడంతో ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయి. తోటపల్లి వద్ద కూడా ఇదే పరిస్థితి ఎదురవుతుంది.

నివారణకు చర్యలు చేపడుతున్నాం



రాజీవ్ రహదారిపై ప్రమాదాల నివారణకు ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతున్నాం. రాజీవ్ రహదారి వెంట పెట్రోలింగ్ నిర్వహించడం తోపాటు బ్లాక్ స్పాట్లను గుర్తించాం. వేగంగా వెళ్తున్న వాహనాలను గుర్తించి జరిమానాలు విధిస్తున్నాం. వాహనదారులకు కూడా అవగాహన కల్పిస్తున్నాం. ప్రతి వాహనదారుడు రోడ్డుపై బాధ్యతతో ప్రయాణించాలి.

- కృష్ణారెడ్డి, ఎస్‌ఐ, బెజ్జంకి

రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలి

● ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ


కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

బెజ్జంకి, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా చేపట్టిన ధాన్యం కొనుగోలు వివరాలను ఎమ్మెల్యే నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మార్కెటింగ్ డిప్యూటీ డైరెక్టర్ ప్రసాద్‌రావు, సెక్రటరీ వెంకటయ్య, మండల అధ్యక్షుడు రత్నాకర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దామోదర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

డీజే నిర్వాహకులకు జరిమానా

కోహెడ, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): మండలంలో దుర్గామాత నవరాత్రుల్లో డీజేలు పెట్టకూడదని, అందుకు ఎలాంటి అనుమతులు లేవని పోలీసులు హెచ్చరించినా నిబంధనలు ఉల్లయించిన ముగ్గురుపై కేసులు నమోదు చేసినట్లు ఎస్‌ఐ అభిలాష్ తెలిపారు. ఈ మేరకు శనివారం స్థానిక తహసీల్దార్ సురేఖ ఎదుట డీజే యజమానులైన శనిగరంకు చెందిన మౌనం రమేష్, జడగల రాజు, సముద్రాలకు చెందిన మౌటం అనిల్ అనే ముగ్గురు యువకులను బైండోవర్ చేసినట్లు ఎస్‌ఐ చెప్పారు. ఈ ముగ్గురు అధికారుల ఉత్తర్వులను ధిక్కరించి డీజేలు పెట్టి ప్రజల శాంతి భద్రతకు ఇబ్బంది కలుగజేసినందుకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు. వారికి ఒక్కొక్కరికి రూ. 6 వేల చొప్పున జరిమానా విధించామన్నారు.

'విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం'

దుబ్బాక, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ ఆరోపించారు. దుబ్బాకలో శనివారం ఇంటర్ విద్యార్థులతో కలిసి విద్యారంగ సమస్యలను పరిష్కరించాలంటూ ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వం పేదల పక్షపాతి అంటూ చెబుతూనే వారిని చదువుకు దూరం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు రావాల్సిన స్కాలర్‌షిప్‌లను వెంటనే విడదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు సాయికుమార్, యాదగిరి, భానుచందర్, ఉదయ్ తదితరులున్నారు.

సమస్యల పరిష్కారానికి సమరశీల ఉద్యమాలు

● సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు చుక్క రాములు

చేర్యాల, నవంబరు 16: పాలకులు ఇచ్చిన హామీల అమలుతో పాటు ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా సమరశీల ఉద్యమాలు నిర్మిస్తామని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు చుక్క రాములు అన్నారు. చేర్యాల పట్టణంలోని ఓ గార్డెన్స్‌లో శనివారం నిర్వహించిన చేర్యాల మండల 8వ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నాయన్నారు. కేంద్రప్రభుత్వం కుల, మతాల పేరుతో విభజనలు చేస్తున్నదని, మనువాద ఎజెండా అమలుకు ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. ఇక రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా పేరిట ఆరు గ్యారంటీల అమలు విస్మరించి బూటకపు నాటకాలు ఆడుతుందన్నారు. సమస్యల పరిష్కారంతో పాటు హక్కుల సాధనకు పోరాటాలే శరణ్యమన్నారు. సమావేశంలో సీపీఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కాముని గోపాలస్వామి, రాళ్లబండి శశిధర్, శెట్టిపల్లి సత్తిరెడ్డి, కొంగరి వెంకట్‌మావో, బండకింది అరుణ్‌కుమార్, బద్దిపడిగ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చుక్క రాములు

విద్యార్థులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

● ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న మణికంఠరెడ్డి

సిద్దిపేట అర్బన్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల్లో విద్యార్థులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని, రాష్ట్రంలో విద్యారంగం గందరగోళ పరిస్థితుల్లో ఉందని ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి అన్నారు. సిద్దిపేటలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలని, విద్యారంగాన్ని చిన్న చూపు చూడకుండా విద్యార్థులకు న్యాయం చేయాలని అన్నారు. ప్రజా విజయోత్సవాలకు, ఇతర కార్యక్రమాలకు ఖర్చు చేయడానికి ఉన్న డబ్బులు విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు విడుదలకు లేవా అని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో విద్యార్థులకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా ఇంతవరకు ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని విమర్శించారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించి పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని, రాష్ట్రంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని అన్నారు. సమావేశంలో ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి జనార్దన్, ఆఫీస్ బేరర్ నరేష్, నాయకులు శేఖర్, ప్రసన్న, నవీన్, యాసిన్, అనిరుధ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

బాలచెలిమి గ్రంథాలయం ప్రారంభం


పుస్తకాలను చూపుతున్న ప్రధానోపాధ్యాయుడు నాగరాజు, విద్యార్థులు

రాయపోల్/గజ్వేల్, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): రాయపోల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలచెలిమి గ్రంథాలయాన్ని శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.నాగరాజు ప్రారంభించారు. బాలచెలిమి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 400 పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు నాగరాజు మాట్లాడుతూ.. గ్రంథాలయ ఏర్పాటుకు సహకరించిన చిల్డ్రన్స్ ఎడ్యుకేషన్ అకాడమీ చైర్మన్ వేదకుమార్, బాలచెలిమి ఫౌండేషన్ గ్రంథాలయ నిర్వాహకులు ఖైజర్, గరిపల్లి అశోక్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయనవెంట ఉపాధ్యాయలు ఉన్నారు.

రేణుకది ఆత్మహత్య కాదు.. హత్యే

● డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్

గజ్వేల్, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): కులాంతర వివాహం చేసుకున్న రేణుకది ఆత్మహత్య కాదు.. హత్యేనని డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ ఆరోపించారు. గజ్వేల్ పట్టణంలో ఆత్మహత్య చేసుకున్న రేణుక కుటుంబసభ్యులను డీబీఎఫ్ బృందం పరామర్శించి, వివరాలను సేకరించింది. ఈ సందర్భంగా డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండస్వామితో కలసి పి.శంకర్ మాట్లాడుతూ.. కులాంతర వివాహం చేసుకున్న భాను కుటుంబసభ్యుల కులవివక్ష కారణంగానే రేణుక తీవ్ర వేదనకు గురైందని, రేణుక మృతిని అనుమానాస్పదమృతిగా నమోదు చేయడంతో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుగా, హత్య కేసుగా మార్చాలని డిమాండ్ చేశారు.

పాఠశాలలను తనిఖీ చేసిన డీఈవో


ఆకారం పాఠశాల విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో

దుబ్బాక, నవంబరు16(ఆంధ్రజ్యోతి): దుబ్బాక మండలంలోని పలు పాఠశాలలను జిల్లా విద్యాధికారి ఎల్లంకి శ్రీనివాస్‌రెడ్డి శనివారం అకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలోని ఆకారం గ్రామ జిల్లా పరిషత్ పాఠశాల, ప్రాథమిక పాఠశాల, దుబ్బాక మున్సిపల్ లచ్చపేట వార్డు జిల్లా పరిషత్ పాఠశాల, బీసీ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలను మండల విద్యాధికారి ప్రభుదాస్‌తో కలిసి సందర్శించారు. ఉపాధ్యాయులు సరైన సమయానికి పాఠశాలకు రావాలని, గుణాత్మక విద్యను విద్యార్థులకు అందించాలని ఆదేశించారు.

వీధికుక్కల నియంత్రణకు చర్యలు

● గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కమిషనర్


వీధికుక్కలను కుటుంబనియంత్రణ ఆపరేషన్‌కు తరలిస్తున్న మున్సిపల్ సిబ్బంది

గజ్వేల్, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ లో వీధి కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య తెలిపారు. గజ్వేల్ పట్టణంలోని 7, 11, 15 వార్డుల్లో శనివారం యానిమల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్, మున్సిపల్ ఆధ్వర్యంలో వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వీధి కుక్కల పట్ల జాగ్రత్తగా ఉండాలని, కుక్క కాటుకు గురైతే వెంటనే డాక్టర్‌ను సంప్రదించి చికిత్స పొందాలన్నారు. ఆయనవెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ రవీందర్, మున్సిపల్ సిబ్బంది సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

టీపీసీసీ చేనేత విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా భగవాన్

హుస్నాబాద్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): టీపీసీసీ చేనేత విభాగం రాష్ట్ర ఉపాధ్యాక్షుడిగా మండలంలోని తోటపల్లికి చెందిన గాజుల భగవాన్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా శనివారం హుస్నాబాద్ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన భగవాన్‌ను మంత్రి అభినందించారు.

సిద్దిపేట పట్టణ ట్రస్మా కమిటీ ఎన్నిక

సిద్దిపేట కల్చరల్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): ట్రస్మా సిద్దిపేట పట్టణ నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. పట్టణ నూతన అధ్యక్షుడిగా మోతుకు నరేష్, ఉపాధ్యాక్షుడిగా రామకృష్ణ, కార్యదర్శిగా సుజాతను ఎన్నకున్నారు. జిల్లా అధ్యక్షుడు సోమేశ్వర్ రెడ్డితో పాటు పలువురు కొత్త కమిటీకి అభినందనలు తెలిపారు.

తొగుట మండల విద్యుత్ ఏఈగా శ్రీధర్

తొగుట, నవంబరు 16: మండల విద్యుత్ ఏఈగా ఆకుల శ్రీధర్ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇంతకు ముందు ఇక్కడ పనిచేసిన ఏఈ బదిలీపై రాయపోల్ మండలానికి వెళ్లడంతో మేడ్చల్‌లో సబ్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న శ్రీధర్ పదోన్నతిపై ఇక్కడికి బదిలీపై వచ్చి విధుల్లో చేరారు.

క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలి

● ఏఆర్ అదనపు డీసీపీ


పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న ఏఆర్ అదనపు డీసీపీ సుభాష్‌చంద్రబోస్

చిన్నకోడూరు, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): క్రమశిక్షణకు మారుపేరు పోలీసు శాఖని, ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని ఏఆర్ అదనపు డీసీపీ సుభాష్ చంద్రబోస్ సూచించారు. మండలంలోని పెద్దకోడూరు శివారులోని సీఏఆర్ హెడ్ క్వార్టర్‌లో శనివారం సివిల్, ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీస్, హోంగార్డు సిబ్బందికి నిర్వహించిన వీక్లీ పరేడ్‌కు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, పోలీసు అధికారులు, సిబ్బంది ప్రదర్శించిన ఆర్మ్స్ స్క్వాడ్, లాఠీ డ్రిల్ ప్రదర్శనను, నీట్ డ్రెస్ అవుట్‌ను పరిశీలించి మాట్లాడారు. వీక్లీ పరేడ్ సిబ్బందికి ఫిజికల్ ఫిట్నెస్‌తో పాటు, ఆరోగ్య పరిరక్షణకు ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో సిద్దిపేట ఏసీపీ మధు, సీసీఎస్ ఏసీపీ యాదగిరి, ఇన్‌స్పెక్టర్లు వాసుదేవరావు, ఉపేందర్, ప్రవీణ్‌కుమార్, అంజయ్య, ధరణికుమార్, ప్రసాద్, రాజేష్, విష్ణుప్రసాద్, పోలీసు అధికారులు, సిబ్బంది ఉన్నారు.

అంబేడ్కర్ విగ్రహ ఆగమన శోభాయాత్ర

సిద్దిపేట అర్బన్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): సిద్దిపేట అర్బన్ మండలం రంగధాంపల్లిలో ఉన్న అంబేడ్కర్ విగ్రహం వాహన ప్రమాదంలో పడిపోవడంతో నూతన విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి గ్రామ అంబేడ్కర్ యువజన సంఘం నాయకులు శనివారం విగ్రహాన్ని డప్పు చప్పులతో ఘనంగా ఊరేగింపు చేస్తూ తీసుకువచ్చారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ.. అంబేడ్కర్ విగ్రహ ఊరేగింపుకు సహకరించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. తొందరలోనే అందరి సహకారంతో విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో అంబేడ్కర్ యువజన సంఘం సభ్యులు, యువకులు భారీగా సంఖ్యలో పాల్గొన్నారు.

పద్మశాలీలు రాజకీయాల్లో రాణించాలి: రాజ్‌కుమార్

గజ్వేల్, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): రాజకీయాల్లో పద్మశాలీలు రాణించాలని రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షుడు వల్లకాటి రాజ్‌కుమార్ ఆకాంక్షించారు. గజ్వేల్ పట్టణంలోని ఓ ఫాంహౌజ్‌లో శనివారం నిర్వహించిన పద్మశాలి సంఘం ప్రథమ కార్యవర్గ సమావేశం, కార్తీక మాస వనభోజన మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రస్థాయిలో పద్మశాలీలు ఏకతాటిపైకి తీసుకువస్తామన్నారు. విభేదాలు విడనాడి ఐకమత్యంతో కలసి ఉండేలా తనవంతు కృషిచేస్తానన్నారు. ఆయనవెంట నిమ్స్ ఆసుపత్రి లైజనింగ్ ఆఫీసర్, డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మార్తా రమేశ్, ఐఏఎస్ అధికారి పరికిబండ్ల నరహరి ఉన్నారు.

సంకల్పదీక్షను విజయవంతం చేయాలి

● రాజకీయ పార్టీల సమన్వయకర్తలు ఆగంరెడ్డి, శశిధర్‌రెడ్డి


మాట్లాడుతున్న సమన్వయకర్త శశిధర్‌రెడ్డి

మద్దూరు, నవంబరు 16 (ఆంధ్ర.జ్యోతి): చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధనకు ఈ నెల 30న చేర్యాలలోని అంబేడ్కర్ చౌరస్తాలో నిర్వహించే సంకల్ప దీక్షకు మేధావులు, విద్యావేత్తలు పార్టీలకతీతంగా అన్ని వర్గాల నాయకులు భారీగా తరలిరావాలని రాజకీయపార్టీల సమన్వయకర్తలు అంకుగారి శశిధర్‌రెడ్డి, పుర్మ ఆగంరెడ్డి పిలుపునిచ్చారు. మద్దూరులో ఓ గార్డెన్‌లో శనివారం జేఏసీ మండల కన్వీనర్ రామడుగు బాల్‌రాజ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన జేఏసీ మండల విస్తృతస్థాయి సమావేశంలో వారు మాట్లాడారు. చేర్యాల డివిజన్ ఏర్పాటుతోనే ఈ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలు దూరం కానున్నాయన్నారు. ఇందు కోసం ప్రజలంతా పార్టీలకతీతంగా రేపటి భవిష్యత్ తరాల సంక్షేమం కోసం తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో చేర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కామిడి జీవన్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు మేక మల్లేశం, ప్రధాన కార్యదర్శి ఊట్ల శ్రీధర్ రెడ్డి, మండల అధ్యక్షురాలు గుండెగోని లలిత, సీపీఐ మండల కార్యదర్శి జంగిలి యాదగిరి, నాయకులు ఉదయ్‌రెడ్డి, పాకాల ఇసాక్, సిద్దయ్య తాజ్ మహమ్మద్, ముంతాజ్, ఫసీయొద్దీన్, పండుగ వేణుగోపాల్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

చిన్నకిష్టాపూర్‌లో ముగిసిన ఎన్‌ఎస్‌ఎస్ క్యాంప్


విద్యార్థులకు జ్ఞాపికను అందజేస్తున్న బీజేపీ నాయకులు

కుకునూరుపల్లి, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): వారం రోజులుగా చిన్నకిష్టాపూర్‌లో నిర్వహిస్తున్న ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం శనివారం ముగిసింది. సీఎంఆర్ కళాశాలకి చెందిన ఎన్‌ఎస్‌ఎస్ విభాగం విద్యార్థులు వారం రోజులుగా చిన్నకిష్టాపూర్ ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం నిర్వహించారు. గ్రామంలో స్వచ్ఛభారత్, గ్రామ సర్వే, మెడికల్ క్యాంపు తదితర అంశాలపై రైతులు, వృద్ధులకు విద్యార్థులు అవగాహన కల్పించారు. శిబిరంలో పాల్గొన్న విద్యార్థులకు బీజేపీ మండల అధ్యక్షుడు సంపత్‌రెడ్డి ఆధ్వర్యంలో జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో దారం గురువారెడ్డి, కుడిక్యాల రాములు, గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు మనోహర్‌యాదవ్, సదానందగౌడ్, రమేష్‌రెడ్డి దుర్గారెడ్డి పాల్గొన్నారు.

దుర్గమ్మకు విశేష పూజలు

● కుటుంబసమేతంగా అమ్మవారికి బోనాలు సమర్పించిన గ్రామస్థులు

చేర్యాల, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): చేర్యాల పట్టణంలోని దుర్గమ్మ ఆలయంలో నిర్వహిస్తున్న ప్రథమ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా రెండో రోజు శనివారం విశేషపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విశేష అభిషేకం జరిపారు. ప్రజలు జలకడవలు తీసుకువచ్చి అభిషేకించారు. సాయంత్రం ఘటంకుడ తీసుకువచ్చారు. అనంతరం బొడ్రాయి వద్ద పూజలు చేశారు. అనంతరం మహిళలు భక్తిప్రపత్తులతో బోనాలు తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించారు. రాత్రి కనకదుర్గామాత అమ్మవారి మహత్యం కథాగానం నిర్వహించారు.

జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి శనివారం సాయంత్రం దుర్గమ్మను దర్శించుకున్నారు. ఈసందర్భంగా అర్చన నిర్వహించారు. జనగామ నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని దుర్గమ్మను వేడుకున్నట్లు కొమ్మూరి తెలిపారు

కార్తీక మాసోత్సవాన్ని పురస్కరించుకుని చేర్యాల పట్టణ ప్రజలు పోచమ్మతల్లికి బోనాల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తిప్రపత్తులతో బోనం తయారుచేసి ఇంటిల్లిపాదిగా అమ్మవారి ఆలయానికి చేరుకుని దర్శించుకున్నారు. బోనం నివేదించి తమను కాపాడమని వేడుకున్నారు.

కొమురవెల్లి మల్లికార్జునస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న కార్తీక దీపోత్సవంలో భాగంగా శనివారం విశేషపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖమండపంలో ఉత్సవ మూర్తులకు పూజలు జరిపిన అనంతరం మహాగణపతి ప్రార్థన, గణపతి సూక్త పారాయణం చేపట్టారు. అనంతరం భక్తులు అత్యంత భక్తిప్రపత్తులతో జ్యోతులు వెలిగించారు.


చేర్యాల: దుర్గమ్మ బోనాల ఊరేగింపు

శివపార్వతుల కల్యాణం

మర్కుక్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): కార్తీక మాసాన్ని పురస్కరించుకుని కళ్లెపు నవీన్‌రావు సతీమణి అనుపమతో కలిసి తమ వ్యవసాయ క్షేత్రంలో వారి తల్లిదండ్రులు కళ్లెపు మోహన్‌రావుతో (రాష్ట్ర రైస్‌మిల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు) కలిసి శివపార్వతుల కల్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జోగినిపల్లి సంతోష్‌కుమార్, ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి హాజరై హోమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు.

క్యాసారం..కాలుష్య కాసారం

5వ పేజీ తరువాయి..


గజ్వేల్ చెరువులోకి చేరుతున్న మురుగు నీరు

డంతో పనులు నిలిచిపోయాయి. 2021లో కురిసిన భారీ వర్షాలకు గజ్వేల్ నుంచి వచ్చే మురుగునీటి తాకిడికి ప్రజ్ఞాపూర్ నుంచి క్యాసారం గ్రామానికి గల రోడ్డు కొట్టుకుపోయి నేరుగా మురుగునీరు క్యాసారం కేశవుల చెరువులోకి చేరింది. అప్పటినుంచి గత మూడేళ్లగా మురుగునీరు చెరువులోకి వెళుతుండడంతో కాలుష్యకాసారంగా కేశవుల చెరువు మారిందని గ్రామస్థులు వాపోతున్నారు. గతంలో గజ్వేల్ నుంచి గ్రామానికి వచ్చే మార్గ ం మధ్యలో గల మురుగునీటిని వదిలితే తామంతా ఏకమై నీటిని నిలుపుదల చేయించామని, వెంటనే కేశవుల చెరువులోకి నీటిని నిలుపుదల చేయని పక్షంలో పోరాటం చేస్తామని గ్రామస్థులు చెబుతున్నారు. అధికారులు స్పందించని పక్షంలో పోరాటం తప్పదని హెచ్చరిస్తున్నారు.